# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

డిసెంబర్ : 21 గురువారం సంపుటి : 27 సంచిక : 280





2లో

## డిఆర్డిఏ సిబ్బంది ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

## నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి



అగ్ని న్యూస్,పొదిలి: మండలంలోని ఆముదాలపల్లి గ్రామపంచాయతీ లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్, నూతన భవనాలను బుధవారం ఎమ్మెల్యే కె.పి నాగార్జున రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాస రెడ్డి, పట్టణ,మండల పార్టీ కన్వీనర్లు, గ్రామ సర్పంచి, గ్రామ నాయకులు, 2లో

## బీజేపీ లో చేరిన పలువురు యువకులు



అగ్ని న్యూస్,మార్కాపురం:భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయం లో బుధవారం మార్కాపురం పట్టణ, రూరల్ ఏరియా నుండి భారతీయ జనతా పార్టీ లోకి చేరికలు జరిగాయి. 2లో

# బ్రహ్మ సూత్రాలు గల పంచలింగాలు



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: త్రిపురాంతకం క్షేత్రం లో అడుగడుగునా దైవత్వం ఉట్టి పడుతుంది.కుమారగిరి పై పరమేశ్వరుడు త్రిపురాంతకేశ్వరునిగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మాసం, మహాశివరాత్రి రోజున ఇక్కడికి వేలాదిమంది భక్తులు వస్తుంటారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి ఆలయం కు భక్తులు తండోపతండాలుగా వస్తుంటారు. కొండ మీదకు వెళ్ళే వాహన మార్గం లో పంచలింగాలు దర్శనమిస్తాయి. శివలింగంపై బ్రహ్మసూత్రాలు ఉండడం వీటి ప్రత్యేకత. పంచలింగాలు కూడా బ్రహ్మసూత్రాలు కలిగి ఉండడం మరీ విశిష్టత. పంచలింగాల ప్రక్కనే శ్రీ త్రిపుర అన్నదాన సత్రం ఏర్పాటు చేసిన త్రిపురాంతకం ప్రముఖులు కొందరు, పంచలింగాల కు నైవేద్యం ఏర్పాటు చేశారు. భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు.పంచలింగాల ప్రాశస్త్యం ను భక్తులకు తెలియచేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకు కాను శ్రీ త్రిపురగిరి ఆధ్యాత్మిక కేంద్రం పేరుతో సేవా కార్యక్రమాలు గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు.భక్తులు, బ్రహ్మసూత్రాలు కలిగి ఉండే శివలింగానికి అభిషేకం చేయడం మహా అదృష్టం గా భావిస్తుంటారు.( బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు గారి ప్రవచనాలలో బ్రహ్మ సూత్రాల ప్రాధాన్యత వివరించారు)అన్న సత్యం నిర్వహణ ద్వారా భక్తులకు అన్నదానం, పంచలింగాల కు నైవేద్యం ఏర్పాటు వంటి మహోన్నత కార్యక్రమం చేపట్టిన స్థానికులను పలువురు అభినందిస్తున్నారు. త్రిపురాంతక క్షేత్రం దర్శించుకునే భక్తులు తప్పనిసరిగా పంచలింగాల ను దర్శించుకోవడం మరిచిపోవద్దు.

## యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



అగ్నిన్యూస్, గిద్దలూరు: గిద్దలూరు మండలంలోని పొదిలికొండ పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ ను పాఠశాల ఉపాధ్యాయులు,యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రామ సుబ్బారెడ్డికి బుధవారం అందజేయగా వాటిని పాఠశాల విద్యార్థులకు పంపిణీచేశారు.ఈసందర్భంగా దాత డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్ ను సద్వినియోగ పరుచుకొని,బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. రామ సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులందరూ దాతను అభినందించగా, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లైసెన్స్ పొందిన డీలర్స్ వద్దనే ఎరువులు కొనుగోలు చేయాలి




అగ్ని న్యూస్,గిద్దలూరు: రైతులు లైసెన్స్ పొందిన డీలర్స్ వద్దనే ఎరువులు కొనుగోలు చేయవలెనని, తప్పకుండా రసీదులు పొందాలని వ్యవసాయ శాఖ ఏడిఏ బాలాజీ నాయక్ తెలిపారు. గిద్దలూరు లోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఏఓ విజయ భాస్కర్ రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు శ్రీ కృష్ణ ట్రేడర్స్, శ్రీ మణికంఠ రైతు డిపో, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ దుకాణాల్లో నిర్వహించి జి-3 పత్రాలు లేని బయోస్టిములెంట్స్ రూ. 2,85,500 సరుకు అమ్మకాలు నిలుపుదల చేశామని తెలిపారు. బయోస్టి ములెంట్స్ అమ్మే డీలర్స్ తప్పకుండా జి-3 సర్టిఫికెట్ ఉన్నవి మాత్రమే అమ్మవలెనని, రైతులకు బిల్లులు తప్పకుండా ఇవ్వవలెను సూచించారు.

## నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి

మండల ముఖ్య నాయకులు, మండల అధికారులు,సచివాలయ సిబ్బంది,హెల్త్ క్లీనిక్ సిబ్బంది, ఆర్ బీఐ కే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలుచేయడం తో పాటు, అభివృద్ధి కార్యక్రమాలకు జగనన్న ప్రభుత్వం శ్రీకారం చుట్టారు అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తున్న జగనన్న ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

## బీజేపీ లో చేరిన పలువురు యువకులు

కంది వెంకటేశ్వర రెడ్డి, కాలువ వెంకటేశ్వర్లు,మరియ దాసు, ఎస్కే మస్తాన్ వలి, చింతల నాసరయ్య, జొన్నలగడ్డ బాలచంద్రుడు,మందగలయ్య లు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరిని మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశభక్తి ,జాతీయ భావాలు గల వారందరూ భారతీయ జనతా పార్టీలో చేరి దేశ సేవకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంభం వెంకటరమణ, ఏవి సుబ్బారావు, పెరమన కామేశ్వరరావు, ముస్లిం మైనార్టీ మోర్చా అధ్యక్షులు బాష, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్డిఏ సిబ్బంది ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలో గల డ్వాక్రా బజార్లో డిఆర్డిఏ వైకెపి సిబ్బంది ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి సిబ్బందితో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిబ్బంది అందరూ కలిసి కార్యాలయంలో పండుగ వాతావరణం లో సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకెపి ఏపిఎం రమేష్ బాబు, ఎంపీపీ పోరెడ్డి అరుణ, జడ్పిటిసి నారు బాపన్ రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, ఎల్ సి నాగభూషణం, సీసీలు మనోకుమారి, స్వామి, స్త్రీ నిధి మేనేజర్ సులోచన, మండల అన్ని గ్రామ సంఘాల వివో ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.




## అంగన్వాడీల సమ్మెకు వ్య. కా. స మద్దతు

అగ్ని న్యూస్, మార్కాపురం: రాష్ట్రంలో పేదలో బలహీన వర్గాలు బాలింతలకు చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారము అందజేస్తున్న, గౌరవ వేతనంతో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు, ప్రభుత్వం ప్రకటించిన గ్రాడ్యుయేటి, కనీస వేతనం, ఉద్యోగ భద్రత,రిటైర్మెంట్ బెనిఫిట్స్, తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా కమిటీ తోడుగా ఉంటుందని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన కోరికలు పరిష్కరించాలని భవిష్యత్తులో జరిగే వారి పోరాటాలకు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కార్మికులను సమీకరించి వారికి మద్దతుగా నిలబడతామని వారు తెలియజేశారు. వారితోపాటు జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాల నాగయ్య పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అదాలత్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పట్టణం లోని యం పి డి ఓ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ ఆడిటోరియం నందు వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార న్యాయస్థలం ఛైర్మన్ ఆధ్వర్యంలో వినియోగదారుల ఫిర్యాదులు పరిష్కరించు వేదిక ఏర్పాటు చేయనున్నట్లు మార్కాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.వి.నాగేశ్వర రావు తెలిపారు. కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రెస్సల్ ఫోరం విజయవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యుత్ అదాలత్ ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని డివిజన్ లోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా, బిల్లులకు సంబంధించిన ఫిర్యాదులు పరిష్కరించబడుతాయని తెలిపారు. కావున మార్కాపురం డివిజన్ పరిధి లోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

# మాజీ మంత్రి బాలినేని తో గుంటక భేటీ



అగ్ని న్యూస్, మార్కాపురం: ఒంగోలు శాసనసభ్యులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ని మార్కాపురం మాజీ ఎయంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని బాలినేని గృహంలో కలిసిన సుబ్బారెడ్డి, మార్కాపురం నియోజకవర్గ రాజకీయ వ్యవహారాల గురించి చర్చించారు అని సమాచారం.

# మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు విశేష స్పందన





అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండల స్థాయి సైన్స్ ఎగ్జిభిషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కాపురం డిప్యూటీ డిఇఓ ఏ చంద్రమౌలేశ్వర్ , త్రిపురాంతకం ఎంపీడీవో సాంబశివరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఏ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మండల విద్యాశాఖ అధికారులు కె.తులసీ మల్లికార్జున నాయక్ , టి.రాజశేఖర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన,రిబ్బన్ కటింగ్ తో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. విద్యార్థులకు అమూల్యమైన సందేశాన్ని, సైన్స్ ఫెయిర్ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్జిలుగా గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ బయాలజీ ,కెమిస్ట్రీ లెక్చరర్లు వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సిహెచ్ రామిరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాల నుంచి వచ్చిన ఎగ్జిబిషన్ లు ప్రదర్శించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణపవరం, మేడపి ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు, నాగేశ్వరావు,కెజిబివి ప్రిన్సిపాల్ వసుమతి వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారుల నృత్యాలు మండల విద్యాశాఖ అధికారుల ప్రసంగం, డిప్యూటీ డిఇఓ బహుమతుల ప్రధానోత్సవంతో కార్యక్రమం ముగించడం జరిగింది.

# ప్రణాళిక బద్ధంగా చదవాలి

### - జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మా నాయక్





అగ్ని న్యూస్, మార్కాపురం: పదవతరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి అని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మా నాయక్ అన్నారు. ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యనభ్యసించే వారి కోసం స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తుందన్నారు. ఎంపీడీవో తోట చందన మాట్లాడుతూ సమగ్రంగా అధ్యయనం చేసి, అర్థం చేసుకోవాలని అపుడే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఓటమికి కృంగి పోకుండా ప్రయత్నం చేయాలన్నారు. డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర రావు తదితరులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎస్ డబ్ల్యూఓ నారు అరుణ కుమారి, వార్డెన్లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
KITS
THE EDGE IN KNOWLEDGE
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
KITS
KRISHNA CHAITANYA
KITS


Cell:9052053003
RR MAN POWERS
Your Success is Our Motivation
R R MAN POWER SERVICES
: Our Services :
Security,Bouncers,House Keeping Service,
Garden Work Service,office Boys Service.
Door No .1-0,
Markapur Court Center, 4th Class Employees Complex,
MARKAPUR ,Prakasam Dist, Andhra pradesh,
aravind@rrmanpowers.com
info@rrmanpowers.com
www.rrmanpowers.com


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt)
A.P - 523316)
www.kamalaeducation.org


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL